క్లుప్తంగా

బాధితులను ఆదుకోవాలి



ఎస్ఎస్ తాడ్వాయి: వర్షాలు, వరదలకు సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని ఆదివాసీ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సువర్ణపాక పాపారావు కోరారు. గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్ట్ నగర్ గ్రామంలోని వరద బాధితులకు ఆటా ఆధ్వర్యంలో రూ.30 వేల విలువగల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. సర్పంచ్ సమ్మయ్య, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, చింత సతీష్, సూర్యనారాయణ, వీరస్వామి, రేగ పాపారావు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహించారు. 163 నంబర్ జాతీయ రహదారిపై వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని సోదాలు చేశారు. ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు అనుమానితులు, కొత్తవారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సన్మానం



వాజేడు: మండల కేంద్రానికి చెందిన సలాది రమాదేవి గ్రామ సమాఖ్య సంఘంలో 20 సంవత్సరాలుగా సభ్యురాలుగా ఉండి 60 సంవత్సరాలు పైబడటంతో స్వచ్ఛందంగా సంఘం నుంచి వైదొలిగింది. దీంతో ఆమెను ఆ సంఘ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించి నగదు పారితోషకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ మల్లాచారి ఉన్నారు.

బహుజనులు ఏకంకావాలి

కన్నాయిగూడెం: రాష్ట్రంలోని బహుజనులంతా ఏకం కావాలని బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ గడ్డం భిక్షపతి అన్నారు. మండలంలో శుక్రవారం ఆయన పర్యటించి మాట్లాడారు. బహుజనులకు సరైన విద్య, వైద్యం, సముచిత స్థానం రావాలంటే బహుజనులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 23న ఏటూరునాగారంలో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో బహుజనులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఏటూరునాగారం మండల అధ్యక్షుడు రాజు ఉన్నారు.

పరామర్శ



ఏటూరునాగారం: మండలంలోని రొయ్యూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సోదారి రామయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో బాధితుడిని ఇంటి వద్ద శుక్రవారం ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మంగపేట: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి నిఖిల్ కుమార్ అన్నారు. మండలంలోని పాత బ్రాహ్మణపల్లిలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య బృందం, హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి

వెంకటాపురం(కె): బహుజన సమాజ్‌వాది పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాసం సిద్ధార్థ పూలే అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నాయకులు వీరాస్వామి, రాంబాబు, తాటి ధనాకర్, వెంకటేష్, కిరణ్ తదితరులు ఉన్నారు.

ఫ్రీజర్ అందజేత



ములుగు రూరల్: లయన్స్ క్లబ్ ములుగు ప్రెసిడెంట్ పూజారి రఘు ఆదేశాల మేరకు మండలంలోని మదనపల్లి గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ శుక్రవారం అందజేశారు. 320 ఎఫ్ గవర్నర్ నాగేశ్వర్‌రావు, లయన్స్ డాక్టర్ అల్లెం అప్పయ్య, సర్పంచ్ పోరిక బాబురావు, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయ్‌రాంనాయక్, లయన్స్ క్లబ్ ములుగు ఉపాధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి చుంచు రమేష్, కోశాధికారి సాంబశివ, డిస్ట్రిక్ చైర్ పర్సన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతం



ఏటూరునాగారం: వాయినాలను ఇచ్చిపుచ్చుకుంటున్న మహిళలు



అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు



వ్రతాన్ని ఆచరిస్తున్న దంపతులు

ఏటూరునాగారం: మండలంలోని మహిళలు వారి వారి ఇళ్లలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాన్ని నోముకున్నారు. ఇంటిలో అమ్మవారి ప్రతిమలను నెలకొల్పుకొని పూలు, పండ్లతో అలంకరించి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు. ముత్తైదులను పిలిచి వాయినాలను అందజేశారు. పండ్లు, పూలు, కంగన్‌హాల్స్ మహిళలతో రద్దీ నెలకొంది.

వెంకటాపురం(కె): మండలంలో శ్రావణ శుక్రవారం సందడి కనిపించింది. శ్రావణ మాసంలో శుక్రవారం కావటంతో పాటు వరలక్ష్మీ వ్రతం రావటంతో మహిళలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయాల్లో భక్తుల తాకిడితో పాటు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజలు చేశారు.



వెంకటాపురం(కె): పూజలు చేస్తున్న మహిళలు

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

ఏటూరునాగారం: రాష్ట్రంలో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగడతామని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ అన్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు లేరని అన్నారు. స్కావెంజర్లను నియమించాలని తెలిపారు. నాలుగేళ్లుగా బదిలీలు, ప్రమోషన్లు లేవన్నారు. లీవ్ పెడితే సప్లమెంటరీ బిల్స్, జీపీఎఫ్ బిల్స్ ఇవ్వడం లేదని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసమే సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో మహాధర్నా తలపెట్టామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు లింగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బడ్జెట్‌లో విద్యకు సరిపడా నిధులు కేటాయించకుండా ప్రభుత్వ విద్యను నీరుగార్చుతుందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 25వేల ఖాళీలు ఉంటే 6వేల పైచిలుకు భర్తీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2020 విధానం పేద ప్రజలు, ఉపాధ్యాయులకు విరుద్ధంగా ఉందని, రాష్ట్రంలో అమలు చేయొద్దని కోరారు. ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలి

ములుగు: విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించాలని యూఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు లింగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా సంఘాల నాయకులు చాప బాబుదొర, గొప్ప సమ్మారావు, కొండ చెంచయ్య, లక్ష్మీనారాయణ, సమ్మయ్య, సంతోష్‌కుమార్, రమేష్, సిద్ధంకి బాబు, వాసుదేవరెడ్డి, ఆదిరెడ్డి, రాందేవ్, నాగరాజు, సాంబయ్య పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి

ఏటూరునాగారం: వెంకటాపురం(కె) మండలంలోని మరికాల గోదావరి ఇసుక క్వారీల్లో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ దావూద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో ఐటీడీఏ పీఓ అంకిత్‌కు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కూలీలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దావూద్ మాట్లాడుతూ.. మరికాల ఇసుక ర్యాంప్‌లో గోదావరి నుంచి కూలీల ప్రమేయం లేకుండా యంత్రాలను ఉపయోగించి తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతో రోజువారి కూలి పనులు చేసుకునే ఆదివాసీలు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక రీచ్‌లో లారీ లోడింగ్ చేసినందుకు లారీ డ్రైవర్ రూ.900 చెల్లిస్తే సొసైటీ సభ్యులు పంచాయతీ అభివృద్ధి, గుడి నిర్మాణం ఇతర ఖర్చుల పేరుతో రూ.300 కటింగ్ చేసుకొని రూ.600 చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ చేపడుతామని పీఓ వెల్లడించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, మండల నాయకులు కట్లా నరసింహ చారి, మరికాల ఉప సర్పంచ్ చిలకమ్మ, గౌతమి, రాధ, తిరుపతమ్మ, సుజాత, సీత, రమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదు చేస్తున్న సీపీఎం నాయకులు, కూలీలు

నాగజ్యోతికి టికెట్ ఇవ్వడం హర్షణీయం

మంగపేట: నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బడే నాగజ్యోతికి టికెట్ ఇవ్వడం ఇవ్వడం హర్షణీయమని ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు గాదె శ్రీనివాసాచారి అన్నారు. మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో 2001 తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచారి మాట్లాడుతూ.. నాగజ్యోతికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఉద్యమకారుల సంఘం నాయకులు పప్పు వెంకట్‌రెడ్డి, కుర్బాన్‌అలీ, ఏడుకొండలు, గఫార్‌ఖాన్, వాసుదేవమూర్తి, నాగేశ్వర్‌రావు, కౌసర్‌పాష, శ్రీనివాస్, సంపత్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, సతీష్, నరేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసాచారి

కేసీఆర్‌ను నమ్మి మోసపోవద్దు

ములుగు రూరల్: వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. ములుగు మండలంలోని పెగడపల్లి సర్పంచ్ బద్దుల లక్ష్మీతో పాటు మరో 100 పార్టీలోకి చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ అప్పుల తెలంగాణ మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, తోట ప్రవీణ్, నూనేటి శ్యాం, అనిల్, మహేందర్, సుమన్, రవి, వంశీ కృష్ణ, లక్ష్మయ్య, శేఖర్, కవిత, లలిత, రాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీతక్క

కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి

ఎస్ఎస్ తాడ్వాయి: తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించాలని ఆ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధిలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు భిక్షపతి గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమగాని అనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జంగాలపల్లి, ఇంచర్ల, బంజర్‌పల్లి, రాంనగర్ క్రాస్ గ్రామాలకు చెందిన 60 మంది కల్లుగీత కార్మికులు పార్టీలో చేరగా వారిని సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే సీఎం కేసీఆర్ కుటుంబ పాలన రాజ్యమేలుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కేసీఆర్‌ను వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవిచందర్, మండల అధ్యక్షుడు చాంద్ పాషా, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పల్లె కుమార్‌గౌడ్, ప్రచార కార్యదర్శి అశోక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

పార్టీపై విశ్వాసంతోనే చేరిక

ఏటూరునాగారం: రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పాలన వస్తుందని, పార్టీపై విశ్వాసం కలిగిన నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డులో 50 మంది పార్టీలో చేరడంతో వారికి కండువాలను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే, తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. అసెంబ్లీ కోఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయాబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు రియాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు, ఎండీ లాల్ మహ్మద్, ఈసం యాదయ్య, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షులు సరికొప్పుల శ్రీనివాస్, మహిళా మండల అధ్యక్షురాలు, ఉపసర్పంచ్ కర్ల అరుణ ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



దాడుల్లో పాల్గొన్న అధికారులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బెస్తగూడెం గ్రామంలో శుక్రవారం గుడుంబా స్థావరాలపై పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. బెస్తగూడెం గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో రెండు వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయటంతో పాటు 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎక్కడైన గుడుంబా తయారు చేసిన విక్రయించిన సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడుల్లో భూపాలపల్లి ఎక్సైజ్ టాస్కుఫోర్స్ సీఐ రాజ్ సమ్మయ్య, ఏటూరునాగారం ఎక్సైజ్ ఎస్సై వెంకన్న ఉన్నారు.

'మా భూమిని అప్పగించాలి'



సమస్యను వివరిస్తున్న పాపిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి

ములుగు: జిల్లా కేంద్రంలోని బండారుపల్లి రోడ్డు వ్యవసాయ శాఖ మండల కార్యాలయం ఎదుట కొనుగోలు చేసిన భూమి విషయంలో కో ఆపరేటీవ్ అధికారులు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని పూర్వాపరాలను పరిగణనలోకి తీసుకొని మా భూమిని మాకు అప్పగించాలని జిల్లా కేంద్రానికి చెందిన ఆవుల శ్రీకాంత్‌రెడ్డి, ఏరువ పాపిరెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థలం వద్ద కో ఆపరేటీవ్ అధికారులు తీసిన కందకం, హక్కు పత్రాలు, పట్టాలను చూపిస్తూ విలేకర్లతో మాట్లాడారు. సర్వే నంబర్ 1197/ఏ/అలో 1452 చదరపు గజాల భూమిని మహ్మద్ రిజ్వాన్, ఇర్ఫాన్, ఇమ్రాన్ నుంచి కొనుగోలు చేసి చట్టబద్ధంగా 2015లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. 1197/ఏ/ఇ లో 1210 గజాల భూమిని పట్టాదారుడు మహ్మద్ సలీం నుంచి కొనుగోలు చేశామని అన్నారు. కో ఆపరేటీవ్ అధికారులు అడ్డు రావడంతో కోర్టు ఆశ్రయించామని పూర్వాపరాలను పరిశీలించి వరంగల్ సివిల్ కోర్టులో దావా వేశామని, పత్రాలను పరిశీలించిన తరువాత 834/2017 ఓఎస్ నంబర్ ద్వారా కోర్టు 09 జూన్ 2021 మాకు 1210 గజాల భూమికి సంబంధించి జడ్జిమెంట్ ఇచ్చిందన్నారు. అందులో భూమి కో ఆపరేటీవ్ సొసైటీది కాదని తేల్చి చెప్పిందన్నారు. 1452 చదరపు గజాల భూమి విషయంలో 2023 జులై 25వ తేదీన అనుకూల తీర్పును ఇచ్చిందని అన్నారు. ఈ మేరకు హైకోర్టు ఆర్డర్ జారీ చేసిందని అన్నారు. అన్ని రకాల ఆధారాలు ఉన్నా డీసీఓ మాలోత్ సర్దార్ సింగ్ తను ఎస్టీ అని కలెక్టర్, పోలీసుల అండదండలు ఉన్నాయని చెప్పుకుంటూ తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థికసాయం

సాక్షి స్పందన

ఏటూరునాగారం: ఆల్ ఇండియా నీట్‌లో 497 ర్యాంక్ సాధించిన పేద విద్యార్థి తాహేర్ షరీఫ్‌కు ఆర్థిక సాయం అందించేందుకు మానవ వాదులు ముందుకు వచ్చారు. 'సాక్షి'లో ప్రచురితమైన 'మెడికల్ సీట్లు సాధించిన పేద విద్యార్థులు' అనే కథనానికి అనేక మంది స్పందించి అతడి వ్యక్తిగత ఫోన్ పే నంబర్‌కు నగదును బదిలీ చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు(లక్ష్మణ్‌బాబు), ప్రదీప్‌బాబు రూ.20వేలు, తుమ్మల హరిబాబు రూ.10వేలు, అజీజ్ రూ. 10వేలు, కృష్ణారెడ్డి రూ.5వేలు, సురేష్ రూ.5వేలు, మాచి నేని శ్రీనివాసరావు రూ. 5వేలు, హబీబ్‌ఖాన్ రూ.5వేలు, వెంకటాపురం(కె)కు చెందిన అనిల్‌కుమార్ రాజు రూ.10వేలతోపాటు ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్, చైతన్య యువజన సంఘం, తహసీల్దార్ సర్వర్‌పాషా, ఇలా చాలా మంది ఆర్థిక సాయం అందజేసినట్లు విద్యార్థి తల్లి హసీనా తెలిపారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రదీప్‌బాబు

బూత్ లెవల్ అధికారులకు అవగాహన

వాజేడు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బూత్ లెవల్ అధికారులకు తహసీల్దార్ శ్రీనివాస్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు(శనివారం), రేపు(ఆదివారం), సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ఓటరు నమోదుపై స్పెషల్ డ్రైవ్ ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫామ్ 6, 7, 8ల గురించి వివరించారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో బూత్ లెవెల్ అధికారి ఉండాలని, సూపర్ వైజింగ్ కూడా ఉంటుందని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, చనిపోయిన వారిని తొలగించి ఓటరు నమోదులో దొర్లిన తప్పుల సవరణ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీటీ రాహుల్ చంద్ర వర్మ, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, ఆర్ఐ రాజు ఉన్నారు.

రాజకీయ నాయకులతో సమావేశం

తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులతో తహసీల్దార్ శ్రీనివాస్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. బూత్ లెవెల్ అధికారుల వద్ద ఉన్న ఓటరు లిస్టును పరిశీలించుకోవాలన్నారు. ఓటు లేని వారు, పేర్లు తప్పుగా నమోదైన వారు ఉంటే వెంటనే సరి చేసుకోవడానికి సదరు ఓటరుతో దరఖాస్తులను ఇప్పించాలని సూచించారు.



అధికారులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

మాదిగలపై రాజకీయ పార్టీల వివక్ష

వెంకటాపురం(కె): మాదిగలపై రాజకీయ పార్టీలు వివక్ష చూపుతున్నాయని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో మాదిగల మీద ప్రేమ చూపిన ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోయారని ఆరోపించారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్‌కు అనుకూలంగా ఏ రాజకీయ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటిస్తారో ఆ పార్టీకే మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, ప్రదీప్, తోకల అంజి, నరేష్, శివ, నవీన్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మురళి

బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలి

ఏటూరునాగారం: పభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని ఎస్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదోన్నతులపై కోర్టు కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. తక్షణమే బదిలీలు చేయాలన్నారు. పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు టీవీ వీరభద్రం, రాజేందర్, నాయుడు, రాంబాబు, రాకేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

సమస్యలు ఉంటే పోలీసులకు తెలపాలి

వాజేడు: ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా పోలీసులకు తెలపాలని పేరూరు ఎస్సై గొర్ల రమేష్ అన్నారు. శుక్రవారం పేరూరు గ్రామంలో పలువ విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గుడుంబా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న ఎస్సై రమేష్